శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఉపఖజానా కార్యాలయం తనిఖీ



**ఉదయగిరి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** ఉదయగిరి ఉపఖజానా కార్యాలయాన్ని జిల్లా ఖజానా అధికారి గంగాద్రి ఆఖస్మికంగా తీనిఖి చేశారు. ఈ సందర్బంగా ఆయన పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు వార్షిక తనీఖలలో భాగంగా ఉదయగిరి ఉపఖజానా కార్యాలయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేస్తు పెన్షన్ దారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి తగిన సమయంలో వారి సమస్యలు పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి ఉపఖజానా అధికారిణి సిహెచ్ మమతా, సీనియర్ అకౌంటెటు బొమ్మతట్టు శ్రీహరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వైభవంగా సాయిబాబా గ్రామోత్సవం



**బుచ్చి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘంలోని గాందీనగర్‌లో ఉన్న సాయిబాబా మందిరంలో జరుగుతున్న వార్షికోత్సవంలో భాగంగా వైభవంగా సాయిబాబా గ్రామోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున మేళతాళాలతో స్వామి వారి గ్రామోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలను ఆలయ కమీటి పర్యవేక్షించారు.

## కావలి శివాలయం వ్యవస్థాపక ధర్మకర్తగా కృష్ణమోహన్ ప్రమాణస్వీకారం



**కావలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి యున్న శ్రీ దుర్గాభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి (కావలి శివాలయం) వ్యవస్థాపక ధర్మకర్తగా కసవరాజు కృష్ణమోహన్ సోమవారం ఆలయ ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేశారు. దేవాదాయ శాఖ ఉపకమిషనర్ ఉత్తర్వుల మేరకు కావలి డివిజన్ దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ యం.సుధీర్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్బంగా ధర్మకర్త కసవరాజు కృష్ణమోహన్ మాట్లాడారు. తనకు లభించిన ఈ పదవితో దేవాలయాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా పాటుపడతానన్నారు. సనాతన హిందూ సంప్రదాయాలను దేవాలయాలలో కొనసాగేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కావలి శివాలయం అనువంశిక ప్రధాన అర్చకులు ఎ.ఆర్.శశిధర్‌గురుకుల్, కావలి విష్ణాలయం ప్రధాన అర్చకులు నారాయణం రామాచార్యులు, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, భక్తులు పాల్గొన్నారు. అనంతరం పూజారులు కృష్ణమోహన్‌ను ఆశీర్వదించారు.

## గణతంత్ర పరేడ్‌లో గీతాంజలి విద్యార్థి ప్రతిభ



**కోవూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాల విద్యార్థి జి. నిఖిల్ గత నెల విజయవాడలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ గణతంత్ర పరేడ్‌లో పాల్గొని కళాశాల గౌరవాన్ని మరింత ఇనుమడింపజేశారని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులు కేవలం చదువే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు వారిలో దాగిఉన్న అనేక క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వైవిధ్యభరితమైన కార్యక్రమాలు చేపడుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై. మురళీకృష్ణ, విభాగాధిపతులు పాల్గొని నిఖిల్‌ను అభినందించారు.

## అతివేగంతో అదుపు తప్పి బోల్తాపడిన టిప్పర్

**గుడ్లూరు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త** రామాయపట్నం పోర్టు కోసం చీమకుర్తి నుంచి గ్రానైట్ రాళ్లను టిప్పర్లద్వారా తీసుకుని వెళ్తున్న లారీ పరిమితికి మించి లోడు తీసుకుని అతివేగంగా వస్తుండడంతో ప్రమాదవశాత్తు అదుపుతప్పి శుక్రవారం ఉదయం ప్రమాదానికి గురైంది. పోర్టుకు వెళ్లాలంటే చేవూరు నుండి, కరేడు వరకూ ఏర్పాటు చేసిన కొద్దిపాటి రోడ్డు ఈ టిప్పర్లు తిరుగుతున్నారు. పోర్టు కోసం ఎలాంటి ప్రత్యేక రహదారి ఏర్పాటు చేసుకోకుండా ప్రజల సంచారం మద్యలోనే తిరుగుతున్నాయి. ప్రతి రోజూ ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంటుంది. ఈ విషయం పై స్థాయి అధికారులకి, ప్రజా ప్రతినిధులకు తెలియజేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. కనీసం తగు జాగ్రత్తలు కూడా తీసుకోవడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్నారని చుట్టుపక్కల గ్రామస్తులు వాపోతున్నారు. ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల ప్రజలు కోరుతున్నారు.

## ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డిని కలిసిన పుట్టా



**బుచ్చి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డిని జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపికి శేషవస్త్రం ప్రసాదం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన ఎంపిని శ్రీమల్లికార్జునస్వామి ,కామాక్షితాయిని దర్శించుకోవాలని ఆహ్వానించారు.

## దగదర్తి పీహెచ్‌సీని తనిఖీచేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

**దగదర్తి, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** జిల్లా వైద్యారోగ్యశాఖాదికారి పెంచలయ్య శుక్రవారం దగదర్తి ప్రాధమి ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్బంగా సిబ్బంది హాజరుశాతం, కాన్పులగది, ల్యాబ్, మందులు వంటివాటిని పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలను అడిగితెలుసుకున్నారు. అనంతరం మండలపరిధిలోని చవటపుత్తేడు గ్రామానికి వెళ్ళి ఫ్యామిలిఫిజీషియన్ ప్రోగ్రామ్ తీరుతెన్నులను వాకబుచేసి పలుసూచనలు సలహాలు ఇచ్చారు. ప్రతి శుక్రవారం డ్రైడేను పాటిస్తున్నారా అని ప్రశ్నించి లార్వాను పరిశీలించారు. విధులలో అసత్వం వహించకుండా రోగులకు మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దగదర్తి వైద్యాదికారిణిలు అలేఖ్య, అఖిల పాల్గొన్నారు.

# ఉత్సాహంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



**కోవూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** : రాష్ట్రంలోనే నెల్లూరు జిల్లాకు క్రీడలకు పేరుందని, ముఖ్యంగా కోవూరు మండలంలోని అనేక మంది క్రీడాకారులు కబడ్డీ ఆటకు మంచి గుర్తింపు తెచ్చి ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడి ఉన్నారని, అటువంటి వారిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరులో శుక్రవారం రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సౌజన్యంతో జిల్లా కబడ్డీ అసోసియేషన్ సహకారంతో రాష్ట్రస్థాయి కబడ్డీ ఇన్విటేషన్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం టీవీ మాద్యమాల్లో ప్రో కబడ్డీ వీక్షించడం వలన ఈ ఆటకు మంచి ప్రాచుర్యం వచ్చిందన్నారు. అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో 8 జిల్లాలకు సంబంధించిన మంచి ప్రావీణ్యం కలిగిన కబడ్డీ జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయన్నారు. తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ పోటీలను క్రీడాకారులు, క్రీడా అభిమానులు, ప్రజలు పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను వెలికి తీసేందుకు పెద్ద ఎత్తున క్రీడా సంబరాలు నిర్వహించారన్నారు. కోవూరు నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన క్రీడా సంబరాలకు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పూర్తిస్థాయిలో సహకరించారన్నారు.. కోవూరు అంటే గతంలో చెడుగుడు కబడ్డీ బ్యాడ్మింటన్‌కు మంచి పేరు ఉందన్నారు. అటువంటి పేరును నిలబెట్టేలా ప్రస్తుతం ఈ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తొలిసారిగా కోవూరులో ఈ పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రంగారావు మాట్లాడుతూ ఇటువంటి క్రీడలు దేహదారుడ్యాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ప్రతి క్రీడాకారుడు గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవాలన్నారుఇంకా ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి లవకుమార్, రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఆర్గనైజర్ డి. విజయ్‌బాబు, కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ప్రసంగించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డేవిడ్ జాన ్సన్, సంయుక్త కార్యదర్శి జె. విజయానంద్, ఈసీ సభ్యులు సింహాద్రి, న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాద్యమ పాఠశాల కరస్పాండెంట్ కిషోర్ సుభాష్ సేవా సంఘం అధ్యక్షులు సురేష్‌రెడ్డి, గౌతమ్స్ స్వీట్స్ అధినేత సుధాకర్‌రెడ్డి, వైసీపీ నేతలు చిరంజీవి, కె. మల్లికార్జున, కె. ప్రసాద్, జుబేర్ బాషా, పెద ్ద సంఖ్యలో క్రీడాకారులు, క్రీడా అభిమానులు ఉన్నారు.

# ఉదయగిరిలో కేంద్ర బృందం పర్యటన

**ఉదయగిరి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలో నేషనల్ లెవల్ మానిటరింగ్ కమీటి బృందం మండల పరిధిలోని బండగానిపల్లి, జి చెర్లోపల్లి, పంచాయితీలలో పర్యటించింది. కేంద్ర ప్రభుత్వ పదకాలు అమలు తీరుపై విచారించారు. ఫ్రిన్సిఫల్ కో ఆర్డినేటర్ అంబటి శ్రీనివాసులు అద్యక్షతన కేంద్ర ప్రభుత్వం అందించే పిఎం కిసాన్ ఉపాధీహమి పథకం గ్రామీణ సడక్‌యోజన లాంటి పథకాలపై ప్రజల నుండి సలహాలు కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతు మహాత్మగాందీ ఉపాధీ హామి పథకం కింద ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి పనికల్పించబడుతుందని పనిదినాలు పెంచుకొని కూలీలుకు తగిన వేతనం అందే విధంగా మండల స్దాయి అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి మండలస్దాయి అధికారులు పాల్గొన్నారు.



## వెట్టిచాకిరి నుంచి నలుగురు బాలలకు విముక్తి

### - నాలుగు కేసులు నమోదు, బట్టి యజమానిపై కూడా కేసు నమోదు
### - జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులు నాయక్

**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఇటుకబట్టీలలో వెట్టిచాకిరి చేస్తున్న నలుగురు బాలలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీనివాసులునాయక్ విముక్తి కల్పించారు. బాలల వెట్టి చాకిరి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా ఆయన తన బృందంతో కలిసి శుక్రవారం ఇటుక బట్టీలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు కేసులు నమోదు చేశామని, ఇటుక బట్టీ యజమానిపై కూడా కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన నెల్లూరులోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో ఈ మేరకు పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీనివాసులునాయయక్ ఆధ్వర్యంలో శుక్రవారం కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం ఇటుక బట్టీలలో పని చేస్తున్న బాలలను చూసి జడ్జి అక్కడ ఉన్న వాళ్లందరితో చర్చించారు. నిరుపేదలు, వెట్టిచాకిరీ పనిలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతున్నారని, వారిని రక్షించాలని తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేయాలని స్వేచ్ఛ మరియు ప్రాథమిక హక్కులు అందరికీ వర్తించేలా కృషి చేయాలని తెలిపారు. అలాగే వారితో మాట్లాడుతూ ఏం అవసరం ఉన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని సూచించారు. బలవంతంగా చట్ట వ్యతిరేకంగా బాలల హక్కులను హరించి వెట్టి చాకిరీ చేయించే యజమానులకు కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ఉచిత న్యాయ సేవ కొరకు తగిన సూచనలు, సలహాలు అందజేస్తామని తెలిపారు. అలాగే పిల్లలను బడికి పంపలేకపోతే తాము దగ్గరుండి పిల్లలను హాస్టల్‌లో చేర్పిస్తామన్నారు. ఇటుక బట్టీలు, కోళ్ల ఫారాలు, వడ్లమిల్లులు తదితర ప్రాంతాల్లో 18 సంవత్సరాలలోపు కలిగిన బాల, బాలికలను పనిలో ఉంచుకోవడం చట్టరీత్యా నేరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీనివాసులునాయక్ హెచ్చరించారు. అలాగే అక్కడ పిల్లలను కొంతమందిని స్కూల్‌కి తీసుకెళ్లి హెడ్‌మాస్టర్‌కు చెప్పి పిల్లలను స్కూల్‌లో చేర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎన్.రామారావు, ఎస్ఐ కె.బ్రహ్మయ్య, హెడ్ కానిస్టేబుల్స్ కె.ప్రసాద్, వై.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు కోవూరు వేదిక - తరలివచ్చిన క్రీడాభిమానులు



**కోవూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని గాదిరాజు గార్డెన్స్‌లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పెద్ద ఎత్తున క్రీడాభిమానులు తరలివచ్చారు. టీవీల పుణ్యమా అంటూ ఈ కబడ్డీ పోటీలకు ప్రాచుర్యం రావడంతో ఈ పోటీలను ప్రత్యక్షంగా తిలకించేందుకు భారీ సంఖ్యలో ప్రజలు ఈ ప్రాంతానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన తొలి పోటీలోని ఇరుజట్ల క్రీడాకారులనురాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు పరిచయం చేసుకున్నారు. ఫ్లడ్ లైట్ వెలుతురులో సాగిన ఈ పోటీలు క్రీడాభిమానులను మరింత అలరింపజేశాయి. తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ రాష్ట్రస్థాయి పోటీలకు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, ఒంగోలు, నెల్లూరు, శ్రీకాకుళం, విజయనగరం, కృష్ణా జిల్లాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనడం పట్ల ఈ పోటీలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు ఈ ప్రాంతానికి వచ్చి చేరుకున్నారు.

## రైల్వే స్టేషన్లలో జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్ సిబ్బంది తనిఖీలు

**బిట్రగుంట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** డివిజన్ పరిధిలోని బిట్రగుంట, కావలి రైల్వే స్టేషన్లలో, వివిధ ఎక్స్‌ప్రెస్ రైళ్ళలోను, పార్శిల్ కార్యాలయాలలో శుక్రవారం జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్ సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు నిర్వహించినట్లు జిఆర్‌పి ఎస్ఐ అరుణకుమారి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైళ్ళలో అక్రమంగా లిక్కర్, సారాయి, గంజాయి వంటివి రవాణా కాకుండా నిరోధించేందుకు అనుమానస్పద వ్యక్తులను తనిఖీ చేసినట్లు తెలిపారు.



## జెయియి మెయిన్స్‌లో ఆకాష్‌బైజూస్ విద్యార్థుల హవా

**నెల్లూరు, ఫిబ్రవరి10 ప్రభాతవార్త-విద్య** ఎన్‌టిఏ విడుదల చేసిన జెయియి మెయిన్స్ ఫలితాల్లో నగరంలోని స్దానిక ఆకాష్‌బైజూస్ విద్యార్ధులు వారి హవాను కొనసాగించారు. ఈ సందర్భంగా శుక్రవారం నగరంలోని స్దానిక కళాశాలలో ర్యాంకర్లకు అభినందన కార్యక్రమాని ్న నిర్వహించారు. ఆకాష్‌బైజూస్ రీజనల్ డైరెక్టర్ శ్రీధీరజ్ మిశ్రా మాట్లాడుతు ప్రారంబించిన ప్రధమ సంవత్సరంలోనే తమ విద్యార్దులు అశోక్99.16, ఏవీఎస్ సంతోష్, ఆర్‌కె.మూర్తి, వై.సాయి శ్రీపాద, ఎస్.వెంకటచరణ్‌లు 99.06శాతం పర్స ంటైల్స్‌ను సాధించటం గర్వకారణమన్నారు.
జెయియి ను సాధించేందకు విద్యార్ధులు తమ సంస్థల్లో చేరేందుకు మిక్కిలి ఉత్సాహం కనపరుస్తున్నారని, వీరి ఆకాంక్షలకు తగిన విధంగా ఎసీ క్లాస్‌రూం, లెర్నింగ్ షెడ్యూల్, అత్యాధునిక టెక్నాలజీ, సీనియర్ అధ్యాపకులచే విద్యాబోధన వంటిని ఇంతటి ఘనవిజయాలు సాధించేందుకు ఉపకరించాయన్నారు. ప్రస్తుతం మెయిన్స్‌లో విజయం సాధించిన వారు అడ్వాన్స్ పరీక్షల్లో కూడా తప్పక విజయం సాధిసా ్తరని ఆశాభావం వ్యక ్తంచేశారు. ఐఐటి-జెయియి కోచింగ్‌లను స్కూల్‌దశలోనే ప్రారంబించి విద్యార్ధులను ముందుగాన ఫౌండేషన్ కోర్సును తమ సంస్థ అందిస్తుందన్నారు. ఈ విజయాలకు సహకరించిన అందరికి వారు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ర్యాంకర్లకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ సమావేశంలో సంస్థ సిబ్బంది, విద్యార్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదును వేగవంతం చేయండి

**చేజర్ల, ఫిబ్రవరి10 ప్రభాతవార్త:** మండలంలోని రైతులు సాగుచేసి ఉన్న పంట వివరాలను నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని పొదలకూరు ఎడిఎ శివనాయక్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన చేజర్ల , మడపల్లి, తిమ్మాయపాళెం, చిత్తలూరు గ్రామాల్లో సాగులో ఉన్న పంటలను పరిశీలించారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ లు చేస్తున్న పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. పంటలకు ఆశించి ఉన్న చీడపీడలకు మందుల పిచికారీ గురించి వివరించారు. పంట నమోదును విధిగా చేయాలన్నారు. అనంతరం చేజర్ల వ్యవసాయ శాఖ కార్యాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు.



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదును వేగవంతం చేయడంతోపాటు పంటలకు సంబంధించిన వివరాలను ఇకెవైసి చేయాలన్నారు. ఇందుకోసం రైతులు ముందుకు రావాలన్నారు . ప్రకృతి వైపరీత్యాల నుంచి నష్టం జరిగినా పంటలభీమా వర్తించాలంటే ఈ రెండు కార్యక్రమాలు తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు . గ్రామాల్లో అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలు, ఎరువుల పంపిణీ, విత్తనాల పంపిణీ తదితర విషయాలపై సమీక్షించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వి.శశిధర్, అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**బుచ్చి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** ప్రజలలో జగన్‌మోహన్‌రెడ్డి పాలనపైన నమ్మకం పోయిందని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు. ఖాజనగర్‌లో జరిగిన " రాష్ట్రానికి ఇదేం ఖర్మ " కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మైనార్టీలను పూర్తిగా విస్మరించారని అన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో హాజీ యాత్ర 90 శాతం పూర్తి చేశారని అన్నారు. కోవూరు శాసనసభ్యులుగా పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో షాదిమంజిల్ నిర్మాణం చేశారు. మసీదు మరమ్మత్తులు చేశారు. ముస్లింలకు పండుగ సమయంలో రంజాన్ తోఫా ఇచ్చారు. టిడిపి హయాంలో మైనార్టీలకు పెద్ద పీటవేశారని ఆయన ప్రశంసించారు. జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమపథకాలు ఇచ్చినట్లు చెబుతు రకరకాల కారణాలతో అనేక మందికి సంక్షేమపథకాలు ఎత్తివేస్తున్నారని విమర్శించారు. కరెంటు బిల్లు ఎక్కువ వస్తే సంక్షేమపథకాలు కట్....... పెద్ద ఇల్లు ఉంటే సంక్షేమపథకాలు కట్.......కారుంటే సంక్షేమపథకాలు కట్ ఇలా రకరకాల కారణలు చెప్పి పెన్షన్లు ఎత్తివేయడం, సంక్షేమపథకాలు ఎత్తివేయడం జరిగిందని ఆయన విమర్శించారు. మరలా 2024లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తధ్యం ముస్లిం మైనార్టీలకు పెద్ద పీట వేయడం జరుగుతుందని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘంలోని ఖాజానగర్‌లో ఎక్కడ చూసినా కాలువలు అద్వాన్నంగా ఉన్నాయని ప్రజలు దుర్గంధంలో జీవిస్తున్నారని ఆయన విమర్శించారు. పురపాలక సంఘం నాయకులకు, అధికారులకు పురపాలక సంఘంలో ఖాజానగర్ అనేది ఒకటి ఉందన్న విషయం గుర్తుంగా అని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా మైనార్టీలు ఘన స్వాగతం పలికారు. మసీదులో ప్రత్యేకంగా ప్రార్ధనలు చేశారు. ఈకార్యక్రమంలో అధికారపార్టీ ప్రతినిది చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతువిభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, బిసి సంఘం నాయకులు బత్తల హరికృష్ణా, కావలి వెంకటేశ్వర్లు, వింజం రామనాయుడు, తాళ్ల నరసింహస్వామి, దుగ్గిశెట్టి హరినాద్, బండ్ల కొండయ్య, వింజం మహేష్‌నాయుడు ,వల్లూరు శ్రీనివాసులు ,ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, నెల్లూరు దయాకర్‌రెడ్డి, దశరద్, మైనార్టీ నాయకులు షబ్బీర్, అక్తర్, మున్నా, సందాని, సర్దార్, యజ్దాని, కాలేషా, జాపర్, షామీర్‌బాబు, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**కొండాపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కొండాపురం మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీహరి తెలిపారు. కొండాపురం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు జూనియర్ ఇంటర్ విద్యార్థులు, అధ్యాపకులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీహరి మాటాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై కళాశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని కోరారు. అనంతరం కళాశాలలో జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవ చేసే వారికి ఎల్లవేళలా అండగా వుంటా



**కావలి రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** సేవ చేయడమన్నా. సేవ చేసే వారన్నా తనకు ఎంతో ఇష్టమని మరి ముఖ్యంగా వైద్య వృత్తిలో సేవ చేయడమంటే ఇంకా ఇష్టమని అందుకే డాక్టర్లు దేవుళ్ళతో సమానమని పిఎబిసి డైరెక్టర్ రెవ.జి.డి.డి.దివాకర్ తెలిపారు. కావలి గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు ఆశీస్సులతో ప్రముఖ వ్యాపారవేత్త గొట్టిపాటి కొండపనాయుడు ఆధ్వర్యంలో కుమార్తె కాన్పులు. గర్భకోశ వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ గోట్టిపాటి మాలినిదేవి, అల్లుడు జనరల్ సర్జన్, లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ బత్తిన నరేంద్రబాబుల ఆధ్వర్యంలో వైద్య విభాగాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జి.డి.డి.దివాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని సంబంధిత వైద్య విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కరోనా సమయంలో తాను డయాలసిస్ పేషెంట్ అయినా కూడా కరోనాతో మృతి చెందిన 13 మందికి దగ్గరుండి సమాది చేయించడం జరిగిందని తెలిపారు. ఎంతోమందికి ఆ సమయంలో సహాయం చేసి ధైర్యాన్ని ఇచ్చానన్నారు. అలాంటి విపత్కర సమయంలో డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు తన 85 సంవత్సరాల వయసులో కూడా తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కావలి పట్టణ ప్రజలకు నేనున్నానంటూ కరోనా రోగులకు సేవ చేసి అందరి మన్ననలు పొందారన్నారు. ఎవరు ఏ స్థాయిలో వున్నా జన్మభూమి రుణం తీర్చుకోవాలని మన బిడ్డలు గొప్పవారై ఎక్కడో సేవ చేయడం కాదని నా మిత్రుడు గొట్టిపాటి కొండపనాయుడు తన చదువుకున్న ఒక్కప్పటి ఎబియం జూనియర్ కళాశాల ఇప్పుడు డాక్టర్ ప్రభాకర్‌నాయుడు వైద్యశాలలో తన కుమార్తె గొట్టిపాటి మాలినిదేవి, అల్లుడు బత్తిన నరేంద్రలు ఇక్కడ వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారికి నా సహాయ సహకారాలు ఎల్లవేళలా వుంటాయన్నారు. డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు మాట్లాడుతూ ఈ వైద్యశాలను ఇచ్చి పేద ప్రజలకు సేవ చేసుకునేందుకు అవకాశం ఇచ్చిన రెవ.జి.డి.డి.దివాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ మాలినిదేవి, డాక్టర్ నరేంద్రలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ ప్రముఖులు, డాక్టర్లు, గొట్టిపాటి కొండపనాయుడు మిత్రులు, సన్నిహితులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# బోగోలులో రైల్వే పెన్షనర్ల వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవం



**బిట్రగుంట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో రైల్వే పెన్షనర్ల వెల్ఫేర్ అసోసియేషన్ 3వ వార్షికోత్సవం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా 80 సంవత్సరాలు నిండిన రైల్వే పెన్షనర్లను అసోసియేషన్ సత్కరించడంతో పాటు ఇటీవల కాలంలో అనారోగ్య కారణాల వల్ల మృతి చెందిన పెన్షనర్లకు సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిట్రగుంట యూనియన్ బ్యాంక్ బ్రాంచి మేనేజర్ దివ్య, స్టేట్ బ్యాంక్ మేనేజర్ కిరణ్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ రైల్వే పెన్షనర్లకు వారికి రావాల్సిన బకాయిలు, పెన్షన్లు చెల్లింపులో తమ శాఖలు పూర్తి సహకారం అందిస్తాయన్నారు. వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్ ఆర్.వరహాలబాబు, పెన్షనర్ల సంఘం నేతలు ఎస్.శ్రీనివాసులు, పి.గోవిందరాజు, పి.సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ఎమ్మెల్యే చొరవతో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం



**బిట్రగుంట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలో దశాబ్దాల కాలంగా వాహనాలకు అసౌకర్యంగా రోడ్డు లేక ఇబ్బందులు పడుతుండటంతో ఎట్టకేలకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రెడ్డి చొరవతో శుక్రవారం సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైనాయి. ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా విశ్వనాధరావుపేటకు విచ్చేసిన ఎమ్మెల్యేకి ఈ సమస్యని స్థానిక, మండల నేతలు విన్నవించడంతో సత్వరమే రోడ్డును మంజూరు చేసి పనులు ప్రారంభించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తాము పడుతున్న ఇబ్బందులకు చొరవ చూపినందుకు ఎమ్మెల్యేకు, స్థానిక, మండల నేతలకు ఆ ప్రాంత వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఒకే స్దలానికి ఇద్దరికి పట్టాలు ఇవ్వడం దారుణం



**బుచ్చి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు గ్రామంలో ఒకే స్దలానికి సంబందించి ఇద్దరికి పట్టాలు ఇవ్వడంతో ఒకరు అన్యాయమై పోయారని ఆల్ ఇండియా ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ వెల్‌పేర్ రాష్ట్ర అద్యక్షులు గంటా నరసింహులు విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్దానిక విలేఖర్లతో మాట్లాడుతు ఒకరిది ఆన్‌లైన్ పట్టా మరొకరిది పోజిషన్ సర్టిఫికేటు అని ఆయన తెలిపారు. గత ఏడాది ఆగష్టులో షేక్ రంతుస్నీసాకు పట్టా మంజూరు చేశారని ఆయన చెప్పారు. అయితే ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తే కట్టుకోవాలని వారు ఎదురు చూస్తుండగా ఆస్దలంలో హసీనా అనే మహిళ తనకు పోజిషన్ సర్టిపికేటు ఇచ్చారని బేస్‌మెంట్ వరకు సొంత డబ్బులతో నిర్మాణం కూడా చేసివేశారని ఆయన తెలిపారు. ఈవిషయమై ఆన్‌లైన్ పట్టాదారుడు రంతున్నీసా భర్త పిరోజ్ అహ్మద్ ఇంటి నిర్మాణం విషయం అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు. కాని రెవిన్యూ అధికారులు దీని విషయం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని విమర్శించా రు. అదికారులు స్పందించి ఫిరోజు అహ్మద్‌కి ప్రత్యామ్నాయంగా మరొక స్దలం, జగనన్న ఇల్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లనున్నట్లు చెప్పారు.

# ధాన్యం కొనుగోలుపై అవగాహన




**బిట్రగుంట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** బోగోలు మండలంలో శుక్రవారం రెవెన్యూ, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖ సంయుక్తంగా ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని నాగులవరం, జక్కేపల్లిగూడూరు, తాళ్ళూరు గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయిస్తే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని రవాణా ఖర్చులు సైతం ప్రభుత్వమే భరిస్తుందని ఇందుకు సంబంధించిన నియమ నిబంధనలు వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్ వెంకట్రామిరెడ్డి, మండల వ్యవసాయాధికారిణి విజయలక్ష్మి, నియోజకవర్గ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఉప్పాల మాచర్ల, వివిఎలు, విఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి అమల్లోకి,, ఫ్లెక్సీలు తొలగింపు

**కలిగిరి, పిబ్రవరి10, ప్రభాతవార్త;** మార్చి13న యంయల్‌సి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమీషన్ ప్రకటించడంతో ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిందని అదికారులు తెలిపారు. ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో శుక్రవారం మండల కేంద్రమైన కలిగిరితో పాటు అన్ని ప్రాంతాలలో ఉన్న రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను ఆయా పంచాయితీ సిబ్బంది, రెవిన్యూ శిబ్బంది తొలగించారు. మండలంలో వివిధ పార్టీల నాయాకుల ఫ్లెక్సీలు ఇటీవల కాలంలో పోటా పోటీలుగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఏనాయకుని ఫ్లెక్సీలు అదికంగా ఉంటే ఆనాయకునిపై అభిమానం అదికంగా ఉంటుందనే బావనతో ఆనేతల అబిమానులు ఎప్పుదూలేనంతగా బారీ స్తాయిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వీరికి మేమేం తీసిపోమంటూ ఇటీవల కొందరు వివిదట్రష్టులపేరుతో పోటాపోటీలగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కొందరైతే రాత్రికి రాత్రే ఫ్లెక్సీలను కట్టడం జరిగింది. ఈక్రమంలో ఒకానొక దశలో కలిగిరిపంచాయితీ ఫ్లెక్సీలను ఎవరికి వారు స్వచ్ఛందంగా తొలగించాలని, లేదంటే తమ శిబ్బంది తొలగించడం జరుగుతుందని వాట్స్‌ప్ మెసేజీలు పెట్టినా తరువాత వాటిజోలికి ఎవ్వరూ పోలేదు. ఏది ఏమైనప్పటికీ ఎన్నికల నియమావళి అమల్లోకి వావడం ఫ్లెక్సీలు తొలగించడం చకచకా జరిగిపోయాయి.

# నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



కోవూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : రక్షిత నీటి పథకాల నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు విషయంలో ఎటు వంటి రాజీ లేదని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసకుమార్ అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని గాంధీ చెర్లో సంఘం ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఓహెచ్‌ఎస్‌ఆర్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిర్మాణాల్లో ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు తప్పనిసరిగా ఉండాలన్నారు. గడువు లోగా పనులు పూర్తిచేయడమే కాకుండా ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్, ఏఈ జగదీష్‌లు ఉన్నారు.

# ఆర్‌బీకే సేవలను ఉపయోగించుకోవాలి




**కోవూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** త్వరలో వ్యవసాయ సీజన్ పూర్తి కానున్న నేపథ్యంలో రైతు భరోసా కేంద్ర సేవలను ఆయా కేంద్రాల పరిధిలోని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతభరోసా కేంద్రంలో రైతుకు కావాల్సిన ఎరువులు కాంప్లెక్స్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయన్నారు. అదేవిధంగా ఇంకా ఈ క్రాప్, ఈకేవైసీ నమోదు చేయని రైతులు ఈ నెల 20వ తేది లోగా వాటిని పూరిచేయాలని ఆమె పేర్కొన్నారు. మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సలహా మండలి సభ్యులతో పాటు రైతులు ఉన్నారు.

# మెగా లోక్ అదాలత్ నేడు

**కోవూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శనివారం మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి సి. మురళీధర్ తెలిపారు. రాజీకి వీలుపడే కేసులన్నింటినీ ఈ లోక్ అదాలత్‌లో సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకునేందుకు కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన కాలాన్ని వృథా చేసుకోకుండా ఈ లోక్ అదాలత్‌లో వాటిని పరిష్కరించుకోవచ్చన్నారు. ఇందులో పరిష్కారం అయ్యే కేసులకు పూర్తిస్థాయిలో చట్టభద్రత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వైజే పద్మశ్రీ, అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె. కాత్యాయని, ఉన్నారు.

# అసైన్మెంట్ భూములను పరిశీలించిన ఆర్డీవో

**వెంకటాచలం పిబ్రవరి 10 ప్రభాతవార్త** మండల పరిదిలో పూడిపర్తి గ్రామంలో అసైన్మెంట్ భూములను తహశీల్దార్ కృష్ణతో కలిసి నెల్లూరు ఆర్డీవో ఏ, మలోల పరిశీలించారు. రెవిన్యూ రికార్డులను పరిశీలించిన భూమి మీద ఎన్ని సంవత్సరాలుగా సాగుచేస్తున్నారో, పట్టా ఎవ్వరు పేరు మీద ఉంది అనే విషయాలు చర్చించి, త్వరిత గతిన ఎలాంటి ఇబ్బంది లేకుండా అసైన్మెంట్‌ను పూర్తి చేయాలని అదికారులను అదేశించారు. గ్రామంలో రైతులకు అందుబాబులో ఉండి రెవిన్యూ సమస్యలు పరిష్కరానికి కృషి చేయలన్నా రు. ఈ కార్యక్రములో విఆర్వోలు మండల సెర్వేయర్‌లు సచివాలయ శిబ్బంది పాల్గొన్నారు.


# పడుగుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయము
## కోవూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.ఓ.సి.నెం. 01/2023 — **టెండరు ప్రకటన** — తేది: 06.02.2023

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం పడుగుపాడు గ్రామ పంచాయతి 2023-2024 సం॥నకు చెందిన ఈ క్రింది షెడ్యూల్ లో తెలిపిన వస్తువులు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లలో పాల్గొనదలచిన వారు తేది.16.02.2023 గురువారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు పంచాయతి కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నము 3.30 గంటలకు హాజరుకాబడిన టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారము ఆయా ఐటముల ఎదురుగా చూపిన ధరవత్తులు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతరవివరములు కార్యాలయము పనిచేయువేళలలో తెలుపబడును.

| వ.నెం. | టెండరు వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1 | తేది 01.04.2023 నుండి తేది 31.03.2024 వరకు గ్రామ పంచాయతీ ఏరియాలో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు ప్రతి నిత్యం (34) ముప్పై నాలుగు మందినిన, వీధి విద్యుత్ దీపముల నిర్వహణ (2) ఇద్దరు మరియు హెల్పర్లు (1) ఒక్కరు, కంప్యూటర్ ఆపరేటర్లు (1) ఒక్కరు, ట్రాక్టరు డ్రైవర్ పోస్ట్ (2) ఇద్దరు మరియు PWS స్కీమ్ ఆపరేటర్లు (6) ఆరు మంది చొప్పున మొత్తం (46) నలభై ఆరు మందిని సరఫరా చేయుటకు కాంట్రాక్ట్ పద్ధతిన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు దాఖలు చేయుటకు ఆహ్వానించడమైనది. (షరతులు వర్తించును). GO MS NO.551, Dt,27.03.1999 మరియు GO MS NO.57, Dt,13.02.2019 నిబంధనలకు లోబడియుండవలెను. | 2000 |
| 2 | 2023-2024 సం॥నకు మోటారు రీవైండింగ్ మరియు రిపేరు చేయుటకు (అనుభవంగల మెకానిక్‌ల వారిచే) | 200 |
| 3 | 2023-2024 సం॥నకు ప్రజారోగ్యం సిబ్బందికి అవసరమగు బ్లీచింగ్ పౌడర్, సున్నం, ఫినాయిల్, పురికొస, గడలు, టెంకాయపుల్లల చీపర్లు మరియు పారిశుద్ధ్య వస్తువుల విడిభాగములు దఫాలు వారిగా సప్లయి చేయుట | 200 |
| 4 | 2023-2024 సం॥నకు PWS స్కీమ్ విడిభాగములు దఫాలు వారిగా సప్లయి చేయుటకు | 200 |
| 5 | 2023-2024 సం॥నకు గ్రామ పంచాయతీకి అవసరమగు ఎల్.ఎఫ్.బుక్స్ అండ్ ఫారమ్స్ అండ్ స్టేషనరి సామాను సప్లయి చేయుట | 200 |
| 6 | 2023-2024 సం॥నకు PWS స్కీమ్ మోటార్లకు మరియు L.E.D లైట్లకు సంబంధించిన కరెంటు సామాను దఫాలు వారిగా సప్లయి చేయుటకు | 200 |
| 7 | 2023-2024 సం॥నకు గానూ పడుగుపాడు గ్రామ పంచాయతీ ఏరియాలలో సంచరిస్తున్న పందులను / కోతులను దఫాలు వారిగా పట్టుకొనుటకు. | 200 |
| 8 | 2023-2024 సం॥నకు సంబంధించి పాత ఇనప సామాన్లు, మరియు ఇతర సామాన్లు వేలం పద్ధతి ద్వారా కొనుగోలు చేయుట | 200 |
| 9 | 2023-2024 సం॥నకు గానూ పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫార్మ్, కొబ్బరినూనె, సబ్బులు, టవల్లు, చెప్పులు మరియు ఇతరములను దఫాలు వారిగా సప్లయి చేయుటకు. | 200 |

సం/- పి.క్రిష్ణమూర్తి
పంచాయితీ కార్యదర్శి, పడుగుపాడు గ్రామ పంచాయితీ.


# ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా గెలుపు ఖ్యాయం



**వెంకటాచలం పిబ్రవరి 10 ప్రభాతవార్త** మార్చిలో జగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా గెలుపు ఖ్యాయంని మండల భాజపా అద్యక్షులు కుంచె శ్రీనివాసులు యాదవ్ పేర్కొన్నారు. వెంకటాచలంలో భాజపా కార్యలయంలో గురువారం విలేకర్ల సమావేశము ఏర్పాటు చేసి మాట్లడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా అభ్యర్ధి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డిని గెలుపు కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమానికి తిరుపతి జిల్లా ప్రదాన కార్యదర్శి పనబాక కోటేశ్వరరావు విచ్చేసి ఎమ్మెల్సీ ఓట్లు గురించి నాయకులతో చర్చించారు. ప్రతి ఒక్క కార్యకర్త దయాకర్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రములో తిరుపతి జిల్లా కార్యదర్శి అల్లూరు ప్రసాద్‌నాయడు, కిసాన్‌మోర్చ అద్యక్షులు వేణురెడ్డి, హసనపురం శ్రీనివాసులు పిల్లిపాక పెంచలయ్య గోత్తల నరేష్, శ్రీనివాసులు మాదవ్, హరిబాబు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న కబడ్డీ ర్యాలీ



**కోవూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** కోవూరు మండలం కోవూరు పంచాయతీ పరిధిలోని గాదిరాజు గారె న్స్‌లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ ఇన్విటేషన్ పోటీలకు సంబంధించి శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణం నుంచి 8 జిల్లాల కబడ్డీ జట్లు, పాఠశాల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కబడ్డీ అసో సియేషన్ నేతలు వివిధ శాఖల అధికారులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ ఇన్వి టేషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, ఒంగోలు, నెల్లూరు, శ్రీకాకుళం, విజయనగరం జట్లు లోని కబడ్డీ క్రీడాకారులు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరిచలపతి రావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహులురెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడిండ, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి లవకుమార్, రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణాధికారి డి. విజయ్‌బాబు, అసోసియేషన్ ఉపాధ్యక్షులు దేవిడ్ జాన్సన్, విజయానంద్, పెద్ద సంఖ్య లో సెయింట్ పాల్స్, రాఘవ , పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో విపరీతంగా పెరిగిన ధరలు




**కావలి రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో దేశంలో కల్లా అత్యధిక ధరలు పెరిగిన రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ అని కావలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. కావలి మండల తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు కావలి టిడిపి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ ఆధ్వర్యంలో కావలి మండలం ఆముదాలదిన్నె పంచాయతీలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి జగన్‌రెడ్డి పాలనలో పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మండల నాయకులు మాట్లాడారు. జగన్‌రెడ్డి సరఫరా చేస్తున్న నాసిరకం మద్యం తాగి పేద ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. విపరీతంగా పెంచిన మద్యం ధరలతో పేదల సొమ్ము నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల జీవనానికి భారమవుతున్నాయని తెలిపారు. టిడిపి మండల నేతలు ఉప్పాల మాలకొండయ్య, ఉప్పాల నారాయణ, చెంచంగారి శ్రీనివాసులు, వాయిల శ్రీనుబాబు, బూసి రవి, పూడిపర్తి మురళి, వాయిల శ్రీనివాసులు, వాయిల శీను, పెనుబాపతి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఒక్క అభివృద్ధిపనైనా చేశారా..



**కావలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఏదైనా ఒక్క అభివృద్ధి పనిచేశారా అంటూ కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలెపాటి సుబ్బానాయుడు ప్రశ్నించారు. ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా కావలి మున్సిపాలిటి పరిధిలోని 16వ వార్డు బాలక్రిష్ణారెడ్డి నగర్‌లో శుక్రవారం ఇంటింటికి టిడిపి కరపత్రాలు అందచేసి మాలెపాటి ప్రచారం చేశారు. వైసిపి అరాచకపాలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగన్ చేతకాని పరిపాలనలో అభివృద్ధిపై కావలి ఎమ్మెల్యే చేతులెత్తేశాడని మాలేపాటి దుయ్యబట్టారు. 2సార్లు కావలి నియోజకవర్గ ప్రజలు ప్రతాప్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల ఆశలను వమ్ముచేశారన్నారు. కావలి నియోజకవర్గంగా అక్రమ లేఅవుట్లు, గ్రావెల్ దంధా, దాడులు ప్రశ్నిస్తు పోలీసుకేసులు, దళితులపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. వీటిపై ఎమ్మెల్యే శ్రద్ధ చూపుతున్నారే తప్ప అభివృద్ధిని విస్మరించారన్నారు. కావలి నియోజకర్గ ప్రజలు ఈ ఎమ్మెల్యే పరిపాలనను యావగించు కుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కావలి నియోజకవర్గంలో టిడిపి బావుటాను ఎగురవేసేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న తెలుగుదేశం పాలనలో కావలి నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు తీయంచడంతోపాటు ప్రశాంత వాతావరణాన్ని కల్పిస్తామన్నారు. అరాచకాలను పారద్రోలతామన్నారు. ప్రజలు టిడిపికి అండగా ఉండాలన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కడం ఖాయమన్నారు. జగన్‌రెడ్డి ఇంటిబాట తప్పదన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో జగన్‌రెడ్డి అందలమెక్కి ప్రజలను మోసగించారన్నారు. కావలి బాలక్రిష్ణారెడ్డి నగర్‌లో జరిగిన అభివృద్ధి తెలుగుదేశంపార్టీ పాలనలోనే జరిగిందన్నారు. ఈ నాలుగేళ్ల పాలనలో అభివృద్ధి చూడలేదని ప్రజలు బహిరంగంగా చెబుతున్నారన్నారు. కావలి ఎమ్మెల్యే ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని మాలేపాటి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, తటవర్తివాసు, రమణయ్య, మంచాల ప్రసాద్, బాబ్జి, నేలపాటి మాల్యాద్రి, పఠాన్ అమీర్‌ఖాన్, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, రమణయ్య, నలమోతు శ్రీనివాసులు, పాముల కొండయ్య, తిరుపతి, సూరయ్య, కనకయ్య, చెంచురామయ్య పాల్గొన్నారు.

## వికలాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేసిన టిడిపి నేత



**గుడ్లూరు, ఉలవపాడు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** గుడ్లూరు మండలం చిన్నలాటిరిపిలోని ఎస్సీ కాలనీలో వికలాంగులైన రాపూరి సంతోషమ్మ, కొప్పోలు చిన్నకోటయ్య, ఎస్టీ కాలనీలోని కొమరగిరి కొండయ్య, పంచా యతీ పరిధిలోని జానకంపేట గ్రామంలో వికలాంగులైనచందులూరి వీరయ్యకు ట్రైసైకిళ్లు టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నలాటిరిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్యాల యానాది, నూతలపాటి బుల్లియ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, చల్లా వీరరాఘవులు, రోశయ్య, సునీల్, మాధవరెడ్డి, గుడ్లూరు మండల టిడిపి నాయకులు వలేటి వెంకటేశ్వర్లు, పాజెర్ల కోటేశ్వరరావు పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఉలవపాడుమండలం చాకిచెర్లలో కూడా ఇంటూరి రాజేష్ ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నారు. తోట రామూర్తి కుటుంబసభ్యులు, పొన్నపూడి శ్రీను కుటుం బసభ్యులకు ఒక్కొక్కరికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట అమ్మనబ్రోలు రమేష్, మర్రిబోయిన వెంకయ్య, కిరణ్, వెంకటేశ్వర్లు, కేశవులు, రామారావు తదితరులు ఉన్నారు.

## యువనేతకు అండగా కంచర్ల సుధాకర్



**కందుకూరు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో శుక్రవారం లోకేష్ పాదయాత్ర కొనసాగింది. ఆయనకు సంఘీభావంగా కందుకూరు నియోజకవర్గానికి చెందిన టిడిపి యువనేత, ఎన్ఆర్ఐ కంచర్ల సుధాకర్ పాదయాత్రలో పాల్గొన్నారు. లోకేష్‌ను కలిసి మద్దతు తెలిపారు. అడుగులో అడుగువేస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని కాపుకండ్రిక గ్రామంలో జరిగిన పాదయాత్రలో సుధాకర్ పాల్గొని లోకేష్‌కు మద్దతు ప్రకటించారు. 400రోజులు 4వేల కిలో మీటర్లు యాత్ర నిర్విఘ్నంగా జరగాలని ఆయన ఆకాంక్షించారు.

## అర్బన్ హెల్త్ సెంటర్‌లో అల్ట్రా సౌండ్ స్కానింగ్ ఏర్పాటు



**కందుకూరు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** కందుకూరు పట్టణంలోని కోటారెడ్డినగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలుపరికరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సెంటర్‌కు వచ్చే వారిని దృష్టిలో పెట్టుకుని పలు యంత్రాలను చికిత్స నిమిత్తం ఏర్పాటు చేయడం జరుగుతోంది. శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి సహకారంతో అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్‌ను మంజూరు చేయడం జరిగింది. శుక్రవారం ఆయన వైద్యుల సమక్షంలో ఆ మిషన్‌ను ప్రారంభించారు. ఇదే వైద్యశాలకు నాయిబ్రాహ్మణ సేవాసంఘ ప్రధాన కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు సూచనలు మేరకుజరుగుమల్లి నరసింహం, ధర్మపత్ని సుబ్బులు జ్ఞాపకార్థం వారి మనమళ్లు 25వేల రూపాయల వ్యయంతో బల్లలు, కుర్చీలను ఏర్పాటు చేశారు. వీటిని ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి చేతుల మీదుగా వైద్యశాలకు అందజేశారు.

## శివాలయంలో జరిగే అన్నదానానికి 50వేల విరాళం

**కందుకూరు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** కందుకూరు పట్టణంలోని సోమేశ్వర శివాలయంలో శివస్వాములు చేసే అన్నదాన కార్యక్రమానికి టిడిపి నెల్లూరుపార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ విరాళం అందించారు. శివదీక్ష తీసుకున్న వారు ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటు చేసి ఉన్నారు. దీక్షా సభ్యుల కోరిక మేరకు రాజేష్ 50వేల రూపాయల నగదును స్వాములకు అందజేశారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్




**బుచ్చి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని 13 వవార్డులో గాందీనగర్‌లో కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్యం డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది, వాలింటర్లు, ర్యాలీ నిర్వహించారు. ఇండ్లలోని తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి మున్సిఫల్ వాహనానికి అందజేయాలని వారు కోరారు. నగరపాలక పంచాయితీకి సంబందించి ఇంటిపన్నులు, కుళాయి పన్నులు సకాలం చెల్లించాలని కమీషనర్ కోరారు. నగరపాలక పంచాయితీలో ప్లాస్టిక్ కవర్స్ వాడకుండా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్దిదిద్దేందుకు అందరు సహకరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ కృపాకరం, బాలు, సచివాలయ సిబ్బంది, వాలింటరీలు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు ఉచితంగా తరలింపు వాహనం సిద్ధం




**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తాను తన తండ్రి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన ఉచిత స్మశాన వాటికకు తరలించే వాహనం కులమతాలకతీతంగా తన సొంత నిధులతో ప్రారంభించానని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్‌ఖాన్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గత కొన్ని నెలలుగా ఈ వాహన మరమ్మతులకు గురి కావడం జరిగిందన్నారు. శుక్రవారం తన పుట్టినరోజును పురస్కరించుకుని మరమ్మతులు పూర్తి స్థాయిలో చేపట్టి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ వాహనాన్ని కులమతాలకతీతంగా సద్వినియోగించుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి హయాద్‌బాబా ఆధ్వర్యంలో బాబా షహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ఈ ఉచిత స్మశాట వాటిక తరలింపు శకటాన్ని పునఃప్రారంభం చేయడం జరిగిందన్నారు. హయాద్‌బాబా మాట్లాడుతూ మానవత్వం తరువాత మతం సేవే మన లక్ష్యం అనే నినాదంతో తన స్నేహితుడు సాబీర్‌ఖాన్ తన తండ్రి రిటైర్డ్ రైల్వే ఉద్యోగి స్వర్గీయ మహబూబ్‌ఖాన్ పేరు మీద స్వచ్ఛంధ సేవా సంస్థ ఏర్పాటు చేసి గత నాలుగు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అస్లాం, సత్తార్, జాఫర్, దేవరకొండ ప్రసాద్, బెల్లంకొండ విజయ్, సుబ్రహ్మణ్యం, కోటయ్య, శేషు, శివ తదితరులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్లకు శిక్షణ వస్తు సామాగ్రిని అందజేసిన మండలి కృష్ణారావు



**కావలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** కావలి పట్టణ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు మండలి వెంకట కృష్ణారావు డ్రైవర్లకు శిక్షణ వస్తు సామాగ్రిని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టాటా మోటార్స్ ఫైనాన్స్, సంహిత, లెర్నెట్ స్కిల్స్ సహకారంతో కావలి లారీ ఓనర్స్ అసోసియేషన్ లారీ డ్రైవర్లకు ఆర్థిక అక్షరాస్యత, ఆరోగ్యం, పరిశుభ్రత, రహదారి భద్రతపై ఒక రోజు శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణకు సంబంధించిన వస్తు సామాగ్రిని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో లెర్నెట్ స్కిల్స్ వేణుగోపాలరెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకృష్ణ, ట్రైనర్ టి.వెంకట సురేష్, లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## సౌత్‌కోస్ట్ రైల్వేజోన్ ఏర్పాటుకు కేంద్రం చేసిన ఖర్చు తెలపండి



**నెల్లూరు, ఫిబ్రవరి10 ప్రభాతవార్త-విద్య:** రాష్ట్రంలో సౌత్ కోస్ట్ రైల్వేజోన్ ఏర్పాటుకోసం కేంద్రం ఖర్చుచేసిన ప్రతి రూపాయిని తెలియజేయ్యాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం పార్లమెంట్‌లో ఆయన ఘళాన్ని వినిపించారు. ఇందుకు స్పందించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతు సౌత్‌కోస్ట్ ఏర్పాటుచేయటానికి రూ.106.89 కోట్ల అంచనా వ్యయంతో పనులు మంజూరు చేయటం జరిగిందన్నారు. సౌత్‌కోస్ట్‌రైల్వే జోనల్ కార్యాలయం కోసం ల్యాండ్ పాకెట్, కార్యాలయ కాంప్లెక్స్ గుర్తించటం జరిగిందన్నారు. భూసర్వే, ఆఫీస్ కాంప్లెక్స్, రెసిడెన్షియల్ కాలనీ, తదితర లే అవుట్‌లకు ప్లాన్స్ సిద్ధం చేయటం జరిగిందన్నారు. 2022-23 బడ్జెట్‌లో రూ.7.29 కోట్లను ఖర్చుచేశామని స్పష్టచేశారు. త్వరితగతిన ఈ ప్రాజెక్టు పూర్తిచేసేందుకు కేంద్రం సంసిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు.

## పాఠశాలను పరిశీలించిన ఎంఇఒ



**ఉదయగిరి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** ఉదయగిరిలోని దళితవాడ నార్తు స్కూల్‌లోని ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ షేక్ మస్తాన్‌వలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయగిరి నార్తు పాఠశాల నందు మనబడి-నాడు నేడు పేస్ -2లో భాగంగా జరుగుతున్న నూతన టాయిలెట్ల నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. పనుల విషయంలో నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడవద్దని సిబ్బందికి సూచించారు. ఇంగ్లీషు మరియు పరిసరాల విజ్ఞాన సబెజక్టు నందు జరుగుతున్న క్లారూం బెస్టు అసైన్‌మెంట్ -2 పరీక్షలను పరిశీలించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఉపాధ్యాయులతో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న బోజనం పరిశీలించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్‌టి హుసేని, మహ్మద్ గౌస్, జాఫర్ మొహుద్దీన్, సందాని, రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తలకు ఆర్థిక సహాయం



**ఉదయగిరి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు ఆదేశాలు అనుసరించిఉదయగిరి మండలం కొండాయపాళెం పంచాయితీ దుర్గంపల్లిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగింది. ఆకుటుంబానికి మండల కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న ఆధ్వర్యంలో దుత్తలూరు మండల సోమలరేగడ టిడిపి నాయకులు జి.కృష్ణారెడ్డి వారి కుటుంబానికి 20 వేల రూపాయాలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బయ్యన్న మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ బొజ్జా నరసింహులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

## కొండ పోరంబోకు భూమి ఆక్రమణ



**ఉదయగిరి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని దాసరిపల్లి గ్రామంలో గల సర్వేనెంబర్ 1056లో 290 ఏకరాల కొండపోరంబోకు భూమి ఉంది. అనేక సంవత్సరాలుగా ఆ భూమి అన్యా క్రాంతం కాకుండాగ్రామ అవసరాల దృష్ట్యా కాపాడుకుంటు వస్తున్నామని దాసరి పల్లి గ్రామస్తులు తెలిపారు. ఇటీవల కొంతమంది బడానాయకులు ఇతర ప్రాంతాలలో ఉండేవారిపేర్లతో నకిలి పట్టాలు సృష్టించి భూమిని చదును చేసి ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని ఉదయగిరి తహసిల్దారు సానా శ్రీనివాసులురెడ్డికి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తక్షణమే విచారణ జరిపి మా వూరి అవసరాలకు ఉన్న భూమిని కబ్జాదారుల పాలిట నుండి కాపాడాలని వారు కోరారు.

## సుందర సమాజ నిర్మాణం మానవత నైతికతతోనే సాధ్యం



**కావలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** సుందర సమాజ నిర్మాణం మానవతా నైతికతతోనే సాధ్యమవుతుందని జమాత్ ఎ ఇస్లామి హింద్ కావలి శాఖ మహిళా నేతలు తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు మజిదే బిలాల్‌లో శుక్రవారం ప్రత్యేక నమాజ్ చేసిన అనంతరం కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా విభాగ జిల్లా ఇన్‌చార్జ్ ఫాతిమా, స్థానిక మహిళలు నూర్జహాన్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 11వ తేది నుండి 20వ తేది వరకు జమాత్ ఎ ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో మానవతా-నైతికత రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టడం జరిగిందని ఈ మహిళలు తెలిపారు. కరపత్రాలు పంపిణీ చేశారు.

## అదాని ఆస్తులు జప్తు చేసి జాతీయం చేయాలి



**కావలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** అదాని ఆస్తులు జప్తు చేసి జాతీయం చేయాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా శుక్రవారం కావలి పట్టణ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద (ఎస్‌బిఐ) సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కె.నాగరాజు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, సుబ్రమణ్యం, నారాయణ, అంకయ్య, కిషోర్, తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటీకరణ చేస్తూ దేశ సంపదను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు ప్రధాని మోడీ దోచిపెట్టడం దుర్మార్గమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థల్ని ప్రధాని మోడీ, గౌతమ్ ఆదాని చిన్నాభిన్నం చేశారన్నారు. మోడి లాంటి ప్రధాని కొనసాగితే భారతదేశం గాడాంధకారంలోకి వెళ్లిపోయే ప్రమాదం వుందన్నారు. ప్రభుత్వ రంగసంస్థలను, విమానాశ్రయాలను, పోర్టులను, బొగ్గు, విద్యుత్, సిమెంటు, ఎల్‌ఐసి, బిఎస్ఎన్ఎల్ తదితర రంగాలన్ని గౌతమ్ ఆదానికి ప్రధాని మోడీ కట్టబెట్టారన్నారు. కరోనా ప్రమాదకర సమయంలో ప్రజల సంపదను అడ్డగోలుగా దోచేశారన్నారు. సామాన్య ప్రజల ఆకలి తీర్చలేని మోడీ పాలన ఎందుకు అని ప్రశ్నించారు. మోడీ అండదండలతో అదాని ప్రపంచ కుబేరుడయ్యాడన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఎపికి విభజన హామీలు అమలుచేయకపోవడం తీరని అన్యాయమన్నారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నోరు మెదపకపోవడం దుర్మార్గమన్నారు. భారతదేశ ఆర్థిక అక్రమాలకు పాల్పడిన అదాని గ్రూప్ కంపెనీలను హిండెన్ బర్గ్ బట్టబయలు చేసిందన్నారు. బ్యాంకు రుణాల పేరుతో జనం సొమ్ము ఎగ్గొడుతున్న వారికి బిజెపి ప్రభుత్వం అండగా వుందని దుయ్యబట్టారు. మోడీ మౌనం వీడి అదాని ఆస్తులు జప్తు చేసి జాతీయం చేయాలని డిమాండ్ చేశారు.

## టిడిపి నేత దూండీ రాకేష్‌పై చేయిచేసుకున్న ఎస్‌ఐని సస్పెండ్ చేయాలి



**కావలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండీ రాకేష్‌పై ఎస్‌ఐ అనిల్ చేయిచేసుకోవడం దుర్మార్గమని అతనిని వెంటనే సస్పెండ్ చేయాలని టిడిపి వాణిజ్య విభాగం నేతలు డిమాండ్ చేశారు. కావలి టిడిపి కార్యాలయంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం టిడిపి వాణిజ్య విభాగం నేతలు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తటవర్తి వాసు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసరావు, కావలి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు రచయిత కోట రమేష్, ప్రధాన కార్యదర్శి చవల మురళి, టిడిపి ఆర్యవైశ్య ప్రముఖులు చవల రామకృష్ణ, వాయుగండ్ల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. చిత్తూరు జిల్లాలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో దూండీ రాకేష్‌పై ఎస్‌ఐ అనిల్ దురుసుగా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ దాడి చేయడం దారుణమన్నారు. ఈ ఎస్‌ఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పాదయాత్రలు, బహిరంగ సభలు నిర్వహించడం సర్వసాధారణమన్నారు. ఎస్‌ఐ అనిల్ దౌర్జన్యం చేయడం, చేయి చేసుకోవడం ప్రజాస్వామ్య పరిరక్షణకు గండికొట్టడమేనన్నారు. ఎస్‌ఐ అనిల్ వైసిపి నాయకుడిలా ప్రవర్తించడం అత్యంత దుర్మార్గమన్నారు. అతనిపై కఠిన చర్యలు గైకొనాలని డిమాండ్ చేశారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు జనం నీరాజనం పలకడంతో వైసిపి నేతలు ఓర్వలేక అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించినా లోకేష్ పాదయాత్ర జనం మద్దతుతో ఊహించని రీతిలో విజయవంతమవుతుందన్నారు. వ్యాపార వర్గాల సమస్యలు తెలుసుకునేందుకు యువగళం పాదయాత్రలో లోకేష్‌తో పాటు దూండీ రాకేష్ పాల్గొన్నారన్నారు. లోకేష్‌తో కలిసి నడుస్తున్న దూండీ రాకేష్‌పై ఈ పోలీస్ అధికారి చేయి చేసుకోవడం వ్యవస్థకే మాయని మచ్చ అన్నారు. టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని బెదిరించే ప్రయత్నాలకు పోలీసులు మానుకోవాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు తెలిపారు.

## రూరల్ పోలీస్ అధికారులకు పద్మావతి శ్రీదేవి ఘనసత్కారం




**కావలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** కావలి రూరల్ పోలీస్ అధికారులకు కావలి రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవా రం కావలి శ్రీసేవా సమితి వ్యవస్థా పక అధ్యక్షురాలు, బిజెపి మహిళ నేత పద్మావతి శ్రీదేవి దుశ్శా లువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కావలి తీర ప్రాంత సముద్రంలో బోటు షికారుకు వెళ్లి నడిసంద్ర ంలో చిక్కుకున్న 9 మంది యువకులను కావలి రూరల్ పోలీస్ అధికారులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా రక్షించడం ఎంతైనా అభినందనీ యమన్నారు. కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్, ఎస్‌ఐలు వీరేంద్ర, వెంకట్రావు, ఎఎస్‌ఐ తిరుమలరెడ్డి, పోలీస్ సిబ్బంది బోటులో సముద్రంలోకి వెళ్లి 9 మంది యువకులను కాపాడి ఒడ్డుకు తీసుకొచ్చారన్నారు. ఈ 9 మంది యువకుల కుటుంబాల, కావలి ప్రజల ప్రశంసల్ని ఈ పోలీస్ అధికారుల బృందం అందుకుందన్నారు. పద్మావతి శ్రీదేవి ట్రస్ట్ ఈ పోలీస్ అధికారుల్ని సత్కరించి స్వీట్లు అందజేసి అభినందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శేషమ్మ, ఉమ, ప్రసాద్, అంజి, రమణయ్య, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియా వైద్యశాల శానిటరీ ఉద్యోగుడ్ని సత్కరించిన డాక్టర్ సుబ్బారావు



**కావలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** కావలి ఏరియా వైద్యశాల శానిటరీ ఉద్యోగి మందా చిన్నయ్యను కావలి ఏరియా వైద్యశాల సూపరింటెండెం ట్, గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ కామంచి సుబ్బారావు సత్కరించి అభినందించారు. శుక్రవారం కావలి వైద్యశాలలోని సూపరింటెండెంట్ కార్యాలయంలో చిన్నయ్యకు అభినం దన కార్యక్రమం జరిగింది. ఈ సంద ర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడా రు. కావలి ఏరియా వైద్యశాలలో 23 సంవత్సరాలుగా శానిటరీ విభాగంలో మందా చిన్నయ్య అంకితభా వంతో పనిచేస్తున్నారన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా గణతంత్ర దినోత్సవం నాడు జిల్లా కలెక్టర్ ద్వారా చిన్నయ్యకు ప్రశంసాపత్రం ఏరియా వైద్యశాలకు పంపారన్నారు. ఈ ప్రశంసా పత్రాన్ని ఆయనకు అందజేసి అభినందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు పాల్గొని అభినందించారు.

## మానవ నైతికతతోనే సత్సమాజం సాధ్యం



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ప్రముఖ సామాజిక ఆధ్యాత్మిక సంస్థ అయిన జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర వ్యాప్తంగా మానవత నైతికత అనే నినాదంతో ఉద్యమాన్ని చేపట్టిందని ఆ సంస్థ స్థానిక అధ్యక్షులు జనాబ్ అన్వర్‌బేగ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని ఆ సంస్థ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు మనిషి వైజ్ఞానిక అభివృద్ధిలో దూసుకుపోతున్నాడు కానీ మానవతా విలువలు నానాటికి దిగజారుతున్నాయన్నారు. సమాజంలో పెరిగిపోతున్న నేరాలు, మారణహోమాలే దీనికి ఉదాహరణ అన్నారు. ఈ నేపథ్యంలో మనిషిలో నైతిక పరివర్తన కలిగినప్పుడు మానవతా విలువలు వికసిస్తాయని, దైవభీతి, జవాబుదారితనం వలనే మనిషిలో నైతికత జనిస్తుందన్నారు. సమాజంలో ఈ భావనను పెంపొందించే ఉన్నత లక్ష్యంతోనే జమాతే ఇస్లామి హింద్ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మానవతా నైతికత జాగరణ ఉద్యమాన్ని ఈ నెల 11 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానవత్వం సత్యం ఆధారంగానే మానవాళిని దైవం సృష్టించాడని, దేవుని దృష్టిలో మానవప్రాణం అత్యంత విలువైనదని, నైతికత, మానవత్వం ఆధారంగానే మనిషికి స్వర్గ నరకాల ప్రాప్తి ఉంటుందనే విశ్వ మానవ సౌభ్రాతత్వ సందేశాన్ని ఈ సందర్భంగా తెలియజేయనున్నామని ఆయన తెలిపారు. ఉద్యమంలో భాగంగా సామాజిక, రాజకీయ, వివిధ ప్రత్యేక రంగాల్లో ప్రముఖులతో రౌండ్ టేబుల్ సమావేశాలు, వివిధ మతాల ఆధ్యాత్మికత గురువులతో చర్చగోష్టులు, కరపత్రాలు, పోస్టర్ల పంపిణీ, సోషల్ మీడియా ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబుల్‌హసన్, యాకోబ్, ఇలియాజ్, అయాజ్, మైనుద్దీన్, అబ్దుల్ సమీ, సందానీ, సాజిద్, ఖాదర్‌బాషా, అబ్దుల్ ఖయ్యూమ్, నవీద్ అహ్మద్, సిరాజుద్దీన్, సాబీర్ తదితరులు పాల్గొన్నారు.